# సెప్టెంబర్ 7న తాత్కాలికంగా తిరుమల ఆలయం మూసివేత



**తిరుమల/పెన్ పవర్/ ఆగస్టు 29**

చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న తిరుమల ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఆ రోజున మధ్యాహ్నం 3.30 గంటలకు ఆలయం తలుపులు మూసి, సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 3 గంటలకు తిరిగి ఓపెన్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 7న ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. 8న ఉదయం 6 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# తెలుగు భాషారక్షణకు ప్రతినబూనుదాం



**పలమనేరు,పెన్ పవర్,ఆగష్టు 29**

తెలుగుభాషా రక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాల్సిన సమయం ఆసన్నమయిందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. శుక్రవారం తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని కీలపట్ల పాఠశాలలో కవుల చిత్ర పటాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. తెలుగు భాషసాహిత్యం గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజెప్పాలన్నారు. నల్లగుట్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భాషా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కరరామారావు, పుష్ప,ఉపాధ్యాయిలు గురుమూర్తి,లోకేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం

*-మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య*



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 29**

నిరంకుశ పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నెల్లూరు నగరంలోని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చేస్తున్న అక్రమాలను బయటపెట్టెందుకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలియజేసేందుకు కావలి పర్యటనకు వెళ్తున్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఎమ్మెల్సీ, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే ఖండించారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ క్రీడాదినోత్సవం



**పలమనేరు,పెన్ పవర్, ఆగష్టు 29**

పట్టణంలోని ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ క్రీడల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేసులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ క్రీడలలో పాల్గొనడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు.అలాగే శారీరక దృఢత్వాన్ని పెంచుకోవవడంతో బాటు ఎటువంటి కల్మషం లేకుండా స్నేహితులతో కలసి మెలసి జీవించ వచ్చున్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతులు మాత్రమే వినూత్నమైన ఆలోచనలతో దేశప్రగతికి పాటుపడుతారన్నారు. అట్లాగే ధ్యాన్ చంద్ మన దేశానికి మూడుసార్లు బలంపిక్స్ గేమ్స్ నందు స్వర్ణ పతకాలను సాధించి పెట్టారన్నారు.ప్రతి విద్యార్థి కూడా ధ్యాన్ చంద్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. కొందరు మంత్రమే చరిత్ర పుటల్లో నిలవడానికి గల కారణాలను ఆయన కూలంకుషంగా తెలిపారు.విద్యార్థులకు వివిధ రకాలుగా ఆటలపోటీలను ఫిజికల్ డైరెక్టర్ విక్రమ్ రాజా నిర్వహించి ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం,నందీశ్వరయ్య, బెనజీర్,డాక్టర్ సుబ్బయ్య నాయుడు,డాక్టర్ ఇ.వాసు,జి.వి.విక్రమ్ రాజ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధిన









**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 29**

శ్రీకాళహస్తి పట్టణమునందు బాధితుల ఇండ్లబద్దకై వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించిన శ్రీ బొజ్జల బృందమ్మ ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ పట్టణంలో కొంతమందికి ఆరోగ్యం క్షీణించిందని వారికి సహాయం చేయవలసినదిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కోరడం జరిగినది ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధిని విడుదల చేయడం. ఆ సహాయ నిధిని వారి ఇండ్ల వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి పేదవారికి ఈ రూపంలో సహాయం చేయడం చాలా సంతోషకరమని పట్టణంలోని మునెమ్మకు 35814/- రూపాయలు హరి సురేష్ బాబుకు 18998/- రూపాయలు డి చెంగమ్మకు 35000/- రూపాయలు పటాన్ భాషా కు 44,422/- వి బాల వెంకట సుబ్రహ్మణ్యం కు 39438 /- రూపాయలు అల్లం మానసకు 9,94,192/- రూపాయలు మొత్తం 11,67,864/- రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అలాగే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు 147 మంది బాధితులకు 1,78,76,702/- అందించామని అలాగే మహిళలకు ఎన్నో మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ,తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, గాదిపాకల గోపీనాథ్ ,షాకీర్ అలీ, గుర్రపు శెట్టి, మునికృష్ణ ,ఖాదర్బాషా, కరీం, అస్మత్, వెంకటేష్ చౌదరి, సి ఎస్ మస్తాన్ ,రేణుకమ్మ , మల్లీశ్వరమ్మ, షఫీ, అమరావతి, అమ్మ, హేమంత్ నింద్ర సుధాకర్ ,గుత్తా విజయ్ కుమార్, రాకేష్, బాలాజీ , లెనిన్ బాబు, సతీష్, లోకేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అట్రాసిటీ కేసులు, బాల్యవివాహాల నిర్మూలనపై,ఫోక్సో ఆక్ట్ కేసులగురించి అవగాహన కల్పించిన శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి






**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 29**

శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ మహిళ ఇంటర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జెడ్జ్ బేబీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి బేబీ రాణి విద్యార్థినీలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్యవివాహాలనిర్మూలపై,ఫోక్సో ఆక్ట్ చట్టాల గురించి అవగాహన కల్పించారు. మహిళల హక్కులపై, చట్టాలపై, అవగాహన కల్పించారు. వరకట్న వేధింపులు, ఆస్తి హక్కులు, మానవ అక్రమ రవాణా వంటి వివిధ చట్టపరమైన అంశాలపై వివరణాత్మక సమాచారం తెలియజేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.... నేటి సమాజంలో విద్యార్థిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై మరియు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఫోక్సో ఆక్ట్ గురించి తెలియజేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాల హక్కులు లభించాయని, ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరికి చట్టాలలో ఉన్న హక్కులు వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు. న్యాయ స్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని భావించా లన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులు ఉన్నాయని వాటిని వివరించారు. విద్యావంతులుగా సమాజానికి అందుతున్న తరుణంలో ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకొని తమ వంతుగా సహాయాన్ని అందించాలని సూచించారు.

# కుప్పం చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## తుంశీ హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం







**కుప్పం,పెన్ పవర్, ఆగస్టు 29 :**

జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం కుప్పంకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం తుంశీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్నారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ప్రభుత్వ విప్ మరియు ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్ మరియు గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం.థామస్, డిఐజి షిముషి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలు,జేసి జి.విద్యాధరి,కడా పిడి వికాస్ మర్మత్, చిత్తూరు,చంద్రగిరి, పలమనేరు,నగరి,ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్,పులివర్తి నాని,ఎన్.అమరనాథ్ రెడ్డి,గాలి భానుప్రకాష్, ద్రవిడ యూనివర్సిటి విసి.దొరస్వామి నాయుడు,ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 29 :**

ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యత, గిడుగు రామ్మూర్తి పంతులు గారి గురించి మరియు క్రీడలు, ధ్యాన్ చంద్ గారి గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు తెలుగులో పద్యాలను గీతాలను ఆలపించారు. ప్రభుత్వం తెలుగు కు ప్రాధాన్యం ఇచ్చి పాఠశాలలో సమాంతరంగా తెలుగు మీడియంను కొనసాగించాలని ఆకాంక్షించారు.పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శం

## అభినందించిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**పలమనేరు,పెన్ పవర్, ఆగష్టు 29**

పట్టణానికి చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయ నేటి యువతకు ఆదర్శమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.ఆ మేరకు బీహార్ వేదికగా ఈ నెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్-20 ఛాంపియన్‌షిప్ లో చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన నర్రా అక్షయ రగ్బీ క్రీడాకారిణి భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించిన అనంతరం శుక్రవారం పలమనేరుకు విచ్చేసింది.దీంతో ఆ క్రీడాకారిణిని ఆయన సన్మానించి అభినందించారు.క్రీడల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తి ఛాంపియన్‌షిప్ స్థాయికి తీసుకెళ్లిందని పట్టుదల, కఠోర శిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి అక్షయ నిదర్శనమని కొనియాడారు.నేటి యువతకు ఇలాంటి వారే ఆదర్శమని భవిష్యత్తులో మరింత అత్యుత్తమంగా రాణించి పలమనేరుకు మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా అక్షయను ప్రోత్సహించిన వారి కుటుంబీకులను సైతం ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, మోహన్,శ్రీధర్,అరుణ్ కుమార్ తదితరులున్నారు.



# తిరుచానూరు "పద్మావతి అమ్మవారి" ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టండి!

## తిరుమల శ్రీవారి ఆలయం పై ఉన్న "మమకారం" తిరుచానూరు అమ్మవారి ఆలయం పై కూడా చూపాలి!

## టిటిడి ధర్మకర్తల మండలికి ఉన్నతాధికారులకు నవీన్ విజ్ఞప్తి.

**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 29**

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించకపోవడం శోచనీయం! తిరుమల శ్రీవారి దర్శనానికి ముందు తరువాత అనేకమంది భక్తులు పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం సాంప్రదాయంగా మారిందని రద్దీ సమయంలో సుమారు 30 వేల మంది భక్తులు ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకుంటున్నారని మామూలు రోజులలో 22 నుంచి 25 వేల మంది వచ్చే అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు!

**టిటిడి వెంటనే చేపట్టాల్సిన పనులలో ప్రధానమైనటువంటివి....**

పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్ తరహాలో 15,000 మంది భక్తులకు సరిపడ్డ "పద్మావతి క్యూ కాంప్లెక్స్" నిర్మాణం చేపట్టాలన్నారు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల కోసం ప్రత్యేక "పార్కింగ్" సదుపాయం ఏర్పాటు



చేయాలి!. అమ్మవారి ఆలయానికి ప్రతినిత్యం వచ్చే భక్తుల సౌకర్యార్థం కనీసం ఆ పరిసర ప్రాంతాలలో "మరుగుదొడ్లు" లేకపోవడంతో భక్తులు ముఖ్యంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరుగుదొడ్ల ఏర్పాటుపై సత్వర చర్యలు చేపట్టాలన్నారు!. తిరుచానూరు అమ్మవారి ఆలయానికి వాహనాల ద్వారా భక్తులు వెళ్లే మార్గాలు ఇరుకుగా ఉండడంతో ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ తో స్థానికులు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని "రోడ్ల విస్తరణ" పై టీటీడీ దృష్టి సారించాలన్నారు!. తిరుచానూరు ఆలయానికి వెళ్లే మార్గాల రోడ్డు విస్తరణలో ల్యాండ్ అక్విజేషన్ కారణంగా స్థలాలు కోల్పోయిన ప్రతి ఒక్క కుటుంబానికి ఒక ఉద్యోగం,ప్రభుత్వ రేటు ప్రకారం భూమి ధర చెల్లించేలా వారిని ఒప్పించే బాధ్యత టిటిడి ధర్మకర్తల మండలి తీసుకోవాలన్నారు! తిరుచానూరు అమ్మవారి ఆలయానికి ప్రతినిత్యం దేశం నలుమూలల నుంచి వీవీఐపీలు, రాజకీయ ప్రముఖులు,స్థానికులు భక్తులు వస్తుంటారని అందరిని దృష్టిలో పెట్టుకొని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ముఖ ద్వారం నుంచి ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలని టీటీడీ ధర్మకర్తల చైర్మన్ సభ్యులకు,టీటీడీ ఈవో అడిషనల్ ఈవో జేఈవో గార్లకు స్థానికుడిగా శ్రీవారి అమ్మవారి భక్తునిగా నవీన్ విజ్ఞప్తి చేశారు.

# నెర్రికాలవ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 29**

సూళ్లూరుపేట పట్టణంలోని లూథరన్ చర్చి వెనుక జరుగుతున్న నెర్రికాలవ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శుక్రవారం పరిశీలించారు.గత ఏడాది భారీ వర్షాలకు ఈ ప్రాంతంలో నెర్రికాలువ కు పడిన భారీ గండిని పూడ్చి నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు.ఈ నేపథ్యంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ మాట్లాడుతూ భారీ వర్షాలు పడక ముందే నెర్రి కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు,అధికారులు ఉన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన సాయికుమార్



**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 29:**

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన చెయ్యనూరు సాయికుమార్ అంతర్జాతీయ వేదికపై మరో విజయాన్ని సాధించారు. అమెరికాలోని చికాగోలో రెడ్ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో మిక్సడ్ డబుల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ గెలిచారు. సెమీస్‌లో చైనా ఆటగాళ్లను, ఫైనల్లో మలేషియా%--%చైనా జంటను ఓడించి విజేతగా నిలిచారు. ఇప్పటికే అట్లాంటా రాష్ట్రంలోనూ గోల్డ్ సాధించిన సాయికుమార్, యూఎస్ నేషనల్స్‌కు అర్హత పొందారు. కోచ్‌గా, ఆటగాడిగా రెండింట్లోనూ ప్రతిభ కనబరుస్తూ సాయికుమార్ క్రీడాభిమానుల అభినందనలు అందుకుంటున్నారు.

# విద్యార్థులు తెలుగుభాష ఔన్నత్యంతో బాటు ఆవశ్యకతను తెలుసుకోవాలి




**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 29**

తెలుగుభాష ఔన్నత్యంతో బాటు ఆవశ్యకతను కూడా విద్యార్థులు తెలుసుకోవాలని నేషనల్ పబ్లిక్ స్కూల్ కరెస్పాన్డెంట్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం గంగవరం మండల కేంద్రంలోని నేషనల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరెస్పాన్డెంట్ ప్రమోద్ కుమార్,అకడమిక్ డైరెక్టర్ చంద్రమోహన్ తెలుగుభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు.అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న తులసీనాథం నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు మాతృభాష ఆవశ్యకతను అర్థం చేసుకోవాలని,పరభాషా జ్ఞానం అనేది మన భవిష్యత్తుకు ఎంతో ఉపయోగం అదేవిధంగా మాతృభాష లేకపోతే మనుగడ లేదన్నటువంటి విషయాలను గ్రహించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుకుమారన్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవంగా బలరాముడు జయంతి...




**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 29**

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం భారతీయ కిసాన్ సంఘ్ అరవపెరిమిడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని రచ్చబండ వద్ద ఘనంగా బలరాముని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి కార్యకర్తల నినాదాలు మధ్య ప్రసంగించారు. వారు మాట్లాడుతూ బలరాముడు వ్యవసాయానికి అధిష్టా దేవతని బలరాముని చేతిలో నాగలి, ముసలం ( రోకలి బండ ) ఆయుధంగా ఉంటాయి అన్నారు. బలరాముడి వంశస్థులు భూసంపన్నులను పెంచి పోషిస్తూ రక్షించేవారు అన్నారు. బలరాముడు స్వయంగా ఓ ఆధారిత వ్యవసాయం చేసి పండిన పంటలను ముసలం ద్వారా ఆహారంగా వినియోగించుటకు అనుకూలంగా తయారు చేయడం తద్వారా పండించిన పంట విలువ తిరిగి తద్వారా అధిక ఆదాయం వచ్చేది అని అన్నారు. దీనినే పండిన పంటకు విలువ జోడించడం అంటాము. కావున మనము బలరాముడు పుట్టినరోజును రైతు దినోత్సవం గా జరిపించుకుంటాము అన్నారు. రైతు దినోత్సవం రోజున అమృత ఆహార ఉత్పత్తుల, ఆవశ్యకతను మన తోటి రైతాంగానికి తెలియజేసి ఈ దేశంలో విశ్వంలో ఉన్న వారందరూ మన కుటుంబ సభ్యులే వారందరినీ రక్షించుకోవలసిన బాధ్యత మరియు పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత రైతులమైన మనందరి పై ఉందని తోటి రైతాంగానికి జ్ఞాపకం చేయాలి. అలాగే పర్యావరణలో ఉన్న పశు పక్షులు వాటి ఆహార వ్యవసార బాధ్యత కూడా మనదే అది మనకు ఉపనిత్యం గా ఉంటూ పర్యావరణ సమతుల్యతను నిరాంతంగా కాపాడుకుంటూ పసుపక్షాధ్యల బాధ్యత కూడా మనదే అని మన రైతు సోదరులు అందరికీ గుర్తు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్, నాయుడుపేట మండల ఉపాధ్యక్షులు మదనం బేటి శ్రీనివాసులు, అరవపెరిమిడి గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, గ్రామ కమిటీ సభ్యులు, మరియు రైతులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ సమితి కమిటీ నిర్వాహణ సభ





**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 29**

వినాయకచవితి శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఆగస్టు 10 విజయవాడలోని మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు అధ్యక్షతన గణేష్ ఉత్సవ సమితి అనే సంస్థను ప్రారంభించడం జరిగింది. తిరుపతి జిల్లాలోని ఆర్.ఎస్.ఎస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్తు వారికి ప్రభుత్వం తరపు నుండి అన్ని రకాల పర్మిషన్లు అందించడం, వారికి ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు ఎదురైతే సంస్థ ద్వారా పరిష్కరించడం ఈ సమావేశంలో జిల్లాల వారీగా మరియు మండలాల వారీగా కమిటీలు నిర్వహించడం జరిగింది.ఈ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవ సమితి యొక్క నియమాలు నిబంధనలు ఏ విధంగా పని చేయాలి అనేటువంటి ప్రణాళికను కరపత్రాల ద్వారా రాష్ట్ర కమిటీ వారు అందించి అందులో పొందుపరిచిన నియమాల గురించి వివరించారు. కరపత్రాలతో పాటు గణేష్ ఉత్సవ సమితి కండువాలు మరియు జెండాలను కమిటీ సభ్యులకు అందించి వీటిని వారి యొక్క మండలాల్లో మరియు గ్రామాలలో గణేష్ మండపం యొక్క నిర్వాహకులకు అందించి ఈ యొక్క గణేష్ ఉత్సవ సమితి గురించి వారికి వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి, గ్రామాలలోని కమిటీ సభ్యులు సుమన్ పలు వినాయక మండపాలలో గణేష్ ఉత్సవ సమితి కండువాలు మరియు జెండాలు కరపత్రాలు అందించి వారికి ఈ యొక్క సమస్త గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అధ్యక్షులు డా.సిర్పూర్ కర్ దత్తాత్రేయ రావు,ఉపాధ్యక్షులు శ్రీ కీర్తి వెంకయ్య, కోటా సునీల్ కుమార్, వజ్రవేలు వెంకటేష్,కార్యదర్శి కుమారస్వామి, సుమన్, మరియు సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# సిఐటియు 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## వాడ గంగరాజు పిలుపు

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 29,**

చిత్తూరు జిల్లా సిఐటియు 8వ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 28,29 తేదీలలో చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగుతాయని,వీటిలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా సిఐటియూ నాయకులు వాడ గంగరాజు అన్నారు.శుక్రవారం పట్టణంలో జరిగిన ఈసమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్త అధ్యక్షత వహించారు.ఈ సీఐటీయూ జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ.. జిల్లాలో కార్మిక ఉద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటాల చేస్తూ, కార్మికుల పక్షాన నిలుస్తున్న సిఐటియు 8వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభలలో మూడు సంవత్సరాల్లో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్తు పోరాటాలకు పదునబెట్టి,రకరకాల కార్మికులు ఉద్యోగుల సమస్యలపై తీర్మానాలు చేస్తామన్నారు.మహాసభలు మండల స్థాయి నుంచి ఆల్ ఇండియా స్థాయి వరకు జరుగుతున్నాయని మహాసభల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.భారీగా ఖర్చులు అయ్యే మహాసభలకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చిజయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




కార్మిక వ్యతిరేక విధానాలను ఆవలంబిస్తున్నాయని, వాటిపై పెద్దఎత్తున పోరాటం చేస్తున్న సిఐటియు సంఘాన్ని బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు లక్ష్మయ్య, సుదాకర్,గణేష్, ధనలక్ష్మి,గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన స్టేట్ జాయింట్ సెక్రెటరీ షేక్ సిరాజ్ భాష



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 29 :**

చెన్నై నందు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, సోదరుడు సునీల్ రెడ్డి ,కుమారుడి నిశ్చితార్థ వేడుకలో మాజీ సీఎం వైఎస్ జగన్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డా. బత్తల హరి ప్రసాద్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్. గంగాధరం యాదవ్ , ఇలియాజ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో కేరళ హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 29 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ ఈశ్వరన్ కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం అనంతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆటో స్పేర్స్ అండ్ ఆయిల్స్ షాపు దగ్ధం

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 29**

నాయుడుపేట పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శ్రీ వెంకటరమణ ఆటో స్పేర్స్ అండ్ ఆయిల్స్ షాపు పూర్తిగా దగ్ధమైంది. సేకరించిన సమాచారం మేరకు దగ్ధమైన షాపు యజమాని రాయపు ముని కృష్ణమ్మ శుక్రవారం మధ్యాహ్నం భోజనానికి వెళ్లేందుకు షాపు షట్టర్ కు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు.ఆ షాపు నుండి దట్టమైన పొగలు వ్యాపించడంతో పక్క షాపు యజమాని అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు.దీనితో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.షాపు యజమాని రాయపు ముని కృష్ణమ్మ మాట్లాడుతూ తమ షాపులో సుమారు పది లక్షల రూపాయలకు పైగా విలువైన ఆటో స్పేర్స్ అండ్ ఆయిల్స్ వస్తువులు దగ్ధమైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.



# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

### అట్టహాసంగా ఏఎంసీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం.

### కమిటీ చైర్మన్ గా మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ తో పాటు 13 మంది డైరెక్టర్ లు మంత్రి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం.






**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్– నెల్లూరు ఆగస్టు 29**

నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నెల్లూరు మాగుంట లేఔట్ లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో అట్టహాసంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మంత్రితో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ గా మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ గా రాపూరు చంద్ర శేఖర్ లతో పాటు మరో 13 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ నూతన చైర్మన్, డైరెక్టర్లను మంత్రి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు మార్కెటింగ్ కమిటీ లాభదాయకంగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. కష్టం చేసిన ప్రతిఒక్కరికి ఎప్పటికైనా మంచి రోజులు ఉంటాయని మంత్రి భరోసా ఇచ్చారు. 1971 లో మార్కెటింగ్ కమిటీ తొలిసారి ఏర్పడిందని గుర్తు చేశారు. నూతన కమిటీ రైతులు, వ్యాపారులకు అనుసంధానంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను ఛేదించాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నట్టు తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు చేసామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వ నిర్వాకం వల్ల పారిశ్రామిక వేత్తలు వెళ్లిపోయారని, అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ కృషిచేస్తున్నారని భరోసా ఇచ్చారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో ఆర్థిక పరిస్థితులు గాడిలో పడుతున్నాయని భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీపీ ఆపేసిన అమృత్ స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులు రైతుల అభిమానాన్ని పొందాలని సూచించారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రురల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి,డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్.. టీడీపీ నేత విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ

## మరోసారి మానవత్వం చాటుకున్న ముమ్మనేనినాని నిరుపేదలకు ఆర్థిక సాయం





**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 29**


నీరుపేదరిక నిర్మూలనలో భాగంగా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా పీ–4 కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఉప సర్పంచ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని పేదలకు సాయం అందించటం అభినందనీయమని మెప్మా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్లోని ఎస్టీ ఏరియాలో పేదలకు నాని సహాయం చేశారు. భర్తను కోల్పోయి బడ్డీ కొట్టుపై జీవనం సాగిస్తున్న కళ్ళేపల్లి కోటేశ్వరికి 5వేల రూపాయలు, ఐదు వేల విలువైన సరుకులు అందించారు. పూరింటిలో నివసిస్తున్న కూతాడ పద్మకు కుట్టుమిషన్ ను అందించారు. ప్రత్యేకాధికారి సాయిబాబు, చల్లపల్లి ఎంపీడీఓ ఏ.వి.రమణ ల చేతులమీదుగా లబ్ధిదారులకు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ వేముల హరికృష్ణ ఉన్నారు.

## జాతీయ రహదారి పై ప్రమాదం

### *కారు ఢీకొని రెండు గొర్రెలు మృతి*

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 29:**

మండలంలోని గణపవరం సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రంరోడ్డు ప్రమాదంలో రెండు గొర్రెలుమృతి చెందాయి. గుంటూరు వైపు నుండి చిలకలూరిపేటవైపు వెళ్తున్న ఒక కారు, గణపవరం గ్రామం వద్దకు రాగానే రోడ్డు దాటుతున్న గొర్రెల మందను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కారు డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గొర్రెల పశువైద్యశాలకు పంపించడం జరిగింది.










## తెలుగు భాష మధురమైనది



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

ప్రపంచ భాషలన్నిటిలోకెల్లా తెలుగు అత్యంత మధురమైనదని బాపట్ల ఆర్డిఓ పీ గ్లోరియా అన్నారు. గిడుగును స్ఫూర్తిగా తీసుకుని,దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె చెప్పారు. తెలుగు అజంతా భాష అని,దానికి ఏ భాష సాటి రాదని ఆమె వివరించారు. మాతృభాషను పరిరక్షించుకోపోతే ,జాతికి మనుగడ ఉండదని ఆమె పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత తెలుగు తల్లి విగ్రహానికి,గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. మోదుగుల శ్రీరామ్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ' తెలుగు తల్లి' గీతాన్ని ఆలపించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ తెలుగు భాషకు బాపట్ల పురిటిగడ్డగా అలరారుతోందని తెలిపారు.తెలుగు లిపి, తెలుగు పద్యం బాపట్లలోనే పురుడు పోసుకోవడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. తాసిల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ బాపట్ల కు చెందిన ఎందరో కవులు తెలుగు భాషను సుసంపన్నం చేశారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులందరూ తెలుగును ఆదరించి, బాపట్ల ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డి, చిత్రకారుడు జీవి, కళాశాల అధ్యాపకుడు హనుమాన్జి, నాయకులు కర్పూరపు రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు

## అంతకంతకూ పెరుగుతున్న గ్రాఫ్ - రాచకొండ లక్ష్మయ్య




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**

దేశంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రాఫ్ అంతకంతకూ పెరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ –3లో నిలిచారు. మూడ్ ఆఫ్ ది నేషన్, ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ పేరుతో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే సర్వే నిర్వహించింది. ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో స్థానంలో నిలిచారు. గతేడాది ఆగస్టులో నిర్వహించిన సర్వేలో ఐదో స్థానంలో నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు.ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి నాలుగో స్థానానికి ఎగబాకారు. తాజాగా నిర్వహించిన సర్వేలో మూడో స్థానానికి వచ్చారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫస్ట్ మొదటి స్థానంలో ఉండగా.బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రెండో స్థానంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతోంది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే 5 హామీలను ప్రభుత్వం అమలు చేసింది. పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఫ్రీ బస్సు, తల్లికి వందనం లాంటి పథకాలు ఈ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చాయి. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ.ఒక్కో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టాలెక్కిస్తున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29:**

బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం పక్కన శ్రీ భావపూరి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , బిల్డర్స్, వెంచర్స్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు .మందపాటి ఆంధ్రీయ ప్రెసిడెంట్,బొట్టు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రెటరీ మొవ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, ట్రెజరర్ ఒంగోలు రత్తయ్య మరియు కార్యవర్గ సభ్యులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 29**

మున్సిపల్ పరిధిలోని భజంత్రి వీధిలో గల 5వ నెంబర్ చౌకదుకాణంలో స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని కార్యక్రమాలను చేయడంతో పాటు ఆదాయ మార్గాలపై దృష్టి సారించి అభివృద్ధిని చేపడుతొందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, తహసీల్దార్ ఇన్బనాథన్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు మరియు రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు కు జిల్లా హోదా కల్పించాలి


### - ఉపాధ్యాయ సంఘాల వినతి



**గూడూరు,పెన్ పవర్,ఆగస్టు 29**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ప్రతిపాదనలో భాగంగా గూడూరును కూడా జిల్లా కేంద్రంగా చేయాలని గూడూరు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఈ మేరకు వారు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను ఆయన స్వగృహంలో కలసి వినతిపత్రం అందజేశారు. అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, రవాణా, విద్యా, వైద్య రంగాలలో గూడూరు ప్రత్యేక స్థానం కలిగిఉన్నందున జిల్లా హోదా ఇవ్వాలని వారు తమ అభ్యర్థనలో పేర్కొన్నారు. గూడూరు జిల్లా ఏర్పడితే ప్రజలకు సమీపంలోనే పరిపాలన సదుపాయాలు లభిస్తాయని, ప్రాంత అభివృద్ధికి దోహదం అవుతుందని ఉపాధ్యాయ సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నెల్లటూరు కార్తీక్



**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 29**

నెల్లటూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎం. వెంకట్ కార్తీక్ (10వ తరగతి) రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చెవురు గ్రామంలో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆయన పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఎ. పార్వతమ్మ ఆయనను అభినందిస్తూ, క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఇస్సా పాలెం కాలువ అడ్డంకి తొలగింపు

### ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు సత్వర చర్యలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

ఇస్సా పాలెం నుంచి జొన్నలగడ్డ వైపు వెళ్లే మేజర్ కాలువలో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయిన సంఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వెంటనే స్పందించారు. ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని, కాలువలోని చెత్తను తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే సత్వర చర్యలతో కాలువ సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని తెలిపారు.చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొని ప్రజలు సహాయ సహకారాలందించారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కి అందుబాటులో ఉన్న బస్ సర్వీసులు..




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**

గుంటూరు నుండి ఉదయం :- 8:15, 8:40, 8:50
మధ్యాహ్నం :- 3:20 ,3:35 , 4:15
తెనాలి నుండి ఉదయం :- 7:50 , 8:10, 8:40
మధ్యాహ్నం :- 3:05
పొన్నూరు నుండి ఉదయం :- 7:15, మధ్యాహ్నం:3:20
మాచర్ల నుండి ఉదయం 5:15 , మధ్యాహ్నం 12:45
వినుకొండ నుండి ఉదయం 6:30 , మధ్యాహ్నం 1:15
గురజాల నుండి ఉదయం 6:00, మధ్యాహ్నం 1:30
నర్సరావుపేట నుండి ఉదయం 7:40, మధ్యాహ్నం 2:25
పిడుగురాళ్ల నుండి ఉదయం 6:45 , మధ్యాహ్నం 2:15
సత్తెనపల్లి నుండి ఉదయం 7:45 , మధ్యాహ్నం 3:15...

# ఏపీ అబ్దుల్ కలాం జాతీయ సేవారత్న అవార్డుకు ఎన్నికైన మామిడాల శ్రీనివాస్ రావు..

*ప్రతిభ క్రీడ మరియు సాంస్కృతిక సంస్థ అధినేత ప్రతిభ అడపరాజు..*

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 29**



ప్రతిభ క్రీడ మరియు సాంస్కృతిక సంస్థ అధినేత ప్రతిభ అడపరాజు ఆధ్వర్యంలో ఏపీ అబ్దుల్ కలాం జాతీయ సేవారత్న అవార్డుకు ఎన్నికైన మామిడాల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్ గుంటూరు జిల్లా ప్రజలకు నాయకులకు అధికారులకు ఉత్తమ విలేకరిగా సేవా భావంతో ప్రజలకు సేవ చేయొచ్చు అధికారులకు నాయకులకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా విలేకరీ గా ప్రజల మననాల పొందుతూ అందరివాడేగా పేరుపొందిన విలేఖరి అవార్డుకు ఎన్ని కావడం సంతోషదాయకం ఎంతో ప్రతిష్టాత్మకైనా ఈ అవార్డు గుంటూరు ప్రజలకు అంకితం ప్రజా సమస్యలు అధికారులకు నాయకులు తెలియజేస్తూ తన పనిని దైవంగా భావిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వీరుడు ఎన్ని అవార్డులు ఉన్నా చిరునవ్వే తన ఆయుధంగా స్నేహమే ప్రాణంగా ఓర్పుతో సహనంగా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూసిన వ్యక్తి అవార్డు గ్రహీత అవార్డులు రావడం ఆనందదాయకం బాధ్యతను మరింత పెంచినవి భారతదేశంలో గొప్ప వ్యక్తులలో ఒకరు అబ్దుల్ కలాం అలాంటి ఆయన పేరుతో ఇస్తేనే అవార్డు.

# మూడవ విడత రీ సర్వే వేగవంతం చేయాలి

## ఆర్డీవో రామలక్ష్మి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,29:**

మండల పరిధిలో మూడో విడత భూముల రీ-సర్వే వేగవంతం చేయాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో మండల,గ్రామ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆర్డిఓ రామలక్ష్మి మాట్లాడుతూ మండలం పరిధిలో మిగిలి ఉన్న ఆరు గ్రామాల కు చెందిన భూములను రీ-సర్వే చేయాలని ఆమె అధికారులు సూచించారు.ఓలేరు,పెసర్లంక,పెదలంక, పెదపులివర్రు, వెల్లటూరు, అద్దేపల్లి గ్రామాలకు చెందిన పొలాల వెరిఫికేషన్ చేసి రికార్డులు అప్డేట్ చేయాలని ఆమె పేర్కొన్నారు. భూములకు సంబంధించిన రైతులను పొలాలకు పిలిపించి సర్వే చేయాలని,వారి వద్ద ఉన్న ధృవపత్రాలను తీసుకోవాలని,ఆన్లైన్ కానీ భూములను ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ లో తక్షణమే అప్లై చేయాలని ఆమె తెలిపారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ ఇన్ ఎలిజిబుల్ లిస్టు ని త్వరిత గతిన పూర్తి చేయాలని,సుమోటో కుల ధృవీకరణ పత్రాలను నిర్ణీత ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి,ఆర్డీవో కార్యాలయ డిఐఓ, ఇన్చార్జ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ మరియు విఆర్వోలు మండల,గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. కోసమేరుపు ఎఫ్ పి ఎల్ ఆర్ అర్జీలను ఆన్లైన్ చేయు క్రమంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించుట పట్ల ఆర్డీవో రామలక్ష్మి అసహనం వ్యక్త పరిచారు.

# క్రీడా ప్రతిభా అవార్డుల ప్రదానం

## ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు










**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 29**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆధీనంలో శుక్రవారం నరసరావుపేటలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన క్రీడా ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు.2025వ సంవత్సరంలో విద్యార్థులు సాధించిన క్రీడా విజయాల ఆధారంగా జిల్లాలోని ఐదు పాఠశాలలు ఎంపికైనవి. ప్రథమ స్థానాన్ని ఏ.ఎం.జి. హైస్కూల్, చిలకలూరిపేట సాధించగా, ఈ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కూడా పొందింది. ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్, నందిగామ, తృతీయ స్థానంలో గుడ్ షెపర్డ్ హైస్కూల్, వినుకొండ, నాల్గవ స్థానంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పెదమక్కెన, ఐదవ స్థానంలో మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నిలిచాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ – క్రీడలు విద్యార్థులలో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మన జిల్లా విద్యార్థులు సాధించిన విజయాలు గర్వకారణం అని అన్నారు. ఏ.ఎం.జి. హైస్కూల్ జిల్లాలో ప్రథమ స్థానంతో పాటు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయం అని కొనియాడారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్, హుస్సేన్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్ కుమార్, పీడీ. చినరామయ్య, ఖాదర్ మిస్త్రాన్, నాగరాజు, అనిల్ దత్తా, సాంబశివరావు, అజీమ్, కపిల్, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప ప్రణాళిక నిధులు దళిత గిరిజనుల అభివృద్ధికి వినియోగించాలి

## *దళిత గిరిజన బడ్జెట్ వాచ్ - రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్*



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

దళిత గిరిజన నాయకులు ఎస్సీ ఎస్టీ ల కోసం రూపొందించబడిన ప్రత్యేక చట్టాల పై అవగాహన పెంపొందించుకుని ఆయా వర్గాలకు అండగా నిలబడాలని బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవ కుమార్ విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ వీ భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్షణ మరియు అభివృద్ధి కోసం రూపొందించబడిన అత్యాచారాల నిరోధక చట్టం, సబ్ ప్లాన్ చట్టాలు సమర్థవంతంగా అమలు జరిగే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా నిధులు పొంది వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలను అర్హులు అందుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని, కేటాయించిన నిధులు 100% ఖర్చు చేసే విధంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని కోరారు. ఈ కే వైసి, ఈ క్రాప్ నమోదు మరియు సిసిఆర్సి లేకపోవడం వలన దళిత రైతులు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను కూడా వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ రూపొందించిన ఎస్. ఓ. పి నీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని దళిత గిరిజనుల సంఘాల నాయకులు పనిచేయాలని అన్నారు. దళిత నాయకులు యాతం మోజేష్ రాజు మాట్లాడుతూ సిటిజన్ ఆడిట్ నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం-1989 లో వచ్చిందని 2023లో నమోదైన అత్యాచారాల మొత్తం సంఖ్యలో తగ్గుదల చూపించినప్పటికీ ఇది ఆందోళన కలిగించే అంశంలుగా చట్టంలోని నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. న్యాయవాది దగ్గుమల్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల పై అమలకు రోజుకు సగటున 7 అత్యాచారాలు నమోదు అవుతున్నాయని, ప్రతి వారానికి 4 అత్యాచారాలు ప్రతి నెల 5 హత్యలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వెల్లబుచ్చారు.2023 సంవత్సరంలో నమోదైన కేసులు సంఖ్య 12.6% నికి తగ్గినప్పటికీ షెడ్యూల్ కులాల పై జరిగిన హత్యల సంఖ్య 2022లతో పోలిస్తే యధావిధిగా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి స్టేట్ మహిళా కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ రాము,గుదే రాజారావు, కంచర్ల చిట్టిబాబు, కొలా శరత్,కాగీతా కోటేశ్వరరావు, నరసింహులు, పి ప్రసాద్, టి శంకర్ ప్రసాద్, ఏం ప్రభాకర్ రావు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారు కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన, డాక్టర్ బ్లేస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ ఆధ్వర్యం లో కాళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు కళాశాల ఆడిటోరియంలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒక భారతీయ ఫీల్డ్ హాకీ ఆటగాడు, చరిత్రలో గొప్ప ఫీల్డ్ హాకీ ఆటగాడిగా పరిగణించబడి 1928, 1932 మరియు 1936లో ఫీల్డ్ హాకీలో భారతదేశానికి మూడు ఒలింపిక్ బంగారు పతకాలను సంపాదించడంతో పాటు తన అసాధారణ బాల్ నియంత్రణ మరియు గోల్-స్కోరింగ్ విన్యాసాలకు



ప్రసిద్ధి అని తెలియజేశారు. 1928 నుండి 1964 వరకు ఎనిమిది ఒలింపిక్స్‌లో ఏడింటిలో భారతదేశం ఫీల్డ్ హాకీ ఈవెంట్‌ను గెలుచుకోవడంతో అతని ప్రభావం ఈ విజయాలకు మించి విస్తరించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. డాక్టర్ బ్లేస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ.ఎస్.ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్, టీచింగ్ అసోసియేట్స్, ఇతర బోధన మరియు బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 29**

అతివేగంగా వస్తున్న కారు ఢీకొని వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతు కూలీ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన రంగి శెట్టి జయచంద్ర రావు(55)ఉదయం 9 గంటలకు సైకిల్ పై 216 జాతీయ రహదారి మీదుగా పొలంలో నాటు వేస్తున్న మహిళలకు మంచినీరు సైకిల్ పై తీసుకు వెళుతున్నాడు.ఈ నేపథ్యంలో చెరుకుపల్లి నుండి రేపల్లె వైపుకు 80 కిలోమీటర్ల వేగంతో వస్తున్న కారు సైకిల్ పై వస్తున్న జయచంద్రరావు ను ఢీకొట్టింది.ఈ సంఘటనలలో జయచంద్రరావు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య,వివాహాలు



జరిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి, మృతదేహానికి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ శివయ్య తెలిపారు.

# హైవెండ్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 29**

కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ లో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైవెండ్ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బాల బాలికలకు బహుమతులను,సర్టిఫికేట్లను, మెడల్స్ ను అందజేశారు. హైవెండ్ హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయ్ చందర్రావు, మేనేజింగ్ -డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు లు మేజర్ జ్ఞానచంద్ గురించి వివరించి పిల్లలలో ఆటల పట్ల స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు ,ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు .

# మహిళా సాధికారితకు పెద్దపీట..!

**-స్త్రీశక్తితో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు..!**
**-కారంపూడిలో కదంతొక్కిన మహిళలు..!**
**-స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి,జూలకంటి..!**



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు:-29**

మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పురుద్ఘాటించారు. " సూపర్ సిక్స్ - సూపర్ హిట్ " లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు ఏర్పాటు చేసిన " స్త్రీ శక్తి - మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం" విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 8 వేల మందికి పైగా మహిళలు ఈ సభకు తరలివచ్చి, మహిళల ఆర్థిక చేయూతకు సంస్కరణాత్మక సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీతో వారి అభిమతాన్ని చాటుకున్నారు. ముందుగా స్థానిక మొయిన్ రోడ్డులో మహిళలు వివిధ రకాల సాంస్కృతిక నృత్యాలు, సూపర్ సిక్స్ పథకాలను మేళవించి వినూత్నంగా తయారు చేసిన గజ మాలతో మంత్రి గొట్టిపాటి, జూలకంటిలకు నియోజకవర్గ మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభ వేదిక వద్ద గర్భిణీ స్త్రీలకు మంత్రి, ఎమ్మెల్యే చేతులపై శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించి.. ఆశీర్వాదించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి, వేదికపై మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.., ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళల ఆర్థిక చేయూతకే తల్లికి వందనం, స్త్రీ శక్తి %--% మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం 1,2 పథకాలని ఆయన చెప్పుకొచ్చారు. అర్హులుగా ఉండి.., ఎవరికైనా పింఛన్ రాకుంటే.., వారు ప్రభుత్వాధికారులను సంప్రదిస్తే వారికి కచ్చితంగా పింఛన్ ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు కూటమి ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని, విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు కర్తవ్యమని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడా రాజీపడరని ఉద్ఘాటించారు. స్త్రీశక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు కృతజ్ఞతగా ఇంతమంది మహిళలు ఇక్కడకి రావడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.